## క్లుప్తంగా

### త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీపీ తనిఖీ



ఉద్యోగులకు సూచనలు ఇస్తున్న సీపీ

**ఖమ్మంక్రైం:** ఖమ్మం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌ను పోలీసు కమిషనర్ సునీల్‌దత్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్, రికార్డుల నిర్వహణ, కేసుల నమోదు, విచారణపై ఆరా తీసిన ఆయన ఎస్‌ఐల కోసం నిర్మిస్తున్న గదులను పరిశీలించారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. అలాగే, పాత నేరస్తుల కదలికలపై నిఘా పెట్టాలని సూచించారు.

### తల్లిపాల వారోత్సవాలు

**నేలకొండపల్లి:** మండలంలోని నేలకొండపల్లి, చెరువుమాధారం అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అనంతరం కొత్తగా చేరిన వారికి అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ఏసీడీపీఓ జె.రత్నకుమారి బిడ్డకు తల్లిపాలు వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పి.నాగమణి, కె.పార్వతి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

### పెద్దాస్పత్రిలో 'బోన్ అండ్ జాయింట్' డే



మాట్లాడుతున్న మెడికల్ సూపరింటెండెంట్

**ఖమ్మంవైద్యవిభాగం:** నగరంలోని పెద్దాస్పత్రిలో బోన్ అండ్ జాయింట్ డేను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ సూపరింటెండెంట్ మెతుకు నరేందర్ మాట్లాడుతూ.. నిత్యం వ్యాయామంతో ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటారని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రోగులకు హెచ్ఓడీ ఎల్.కిరణ్‌కుమార్, డాక్టర్ హనుమాన్, మధన్‌సింగ్ అవగాహన కల్పించారు. బోన్ అండ్ జాయింట్ డే సందర్భంగా బొక్కల సాంద్రత పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ సూపరింటెండెంట్ బి.కిరణ్‌కుమార్, ఆర్థోపెడిక్ వైద్య బృందం పాల్గొన్నారు.

### పరామర్శ..

**నేలకొండపల్లి:** రోడ్డు ప్రమాదంలో గాయపడిన మాజీ ఎంపీటీసీ కొమ్మినేని పుష్పావతిని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు సోమవారం కోనాయిగూడెంలో పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్‌తో పాటు గోవిందరావు, పెంటమళ్ల పుల్లమ్మ, తురక పాపయ్య పాల్గొన్నారు.

### బీజేపీని గెలిపించాలి

**నేలకొండపల్లి:** కేంద్రం, రాష్ట్రంలో ఒకే పార్టీ అధికారంలో ఉండడం ద్వారా డబుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ నాయకుడు తాండ్ర వినోద్‌రావు పేర్కొన్నారు. మండలంలోని పైనంపల్లి, నేలకొండపల్లిలో సోమవారం 'ఇంటింటి బీజేపీ' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో ఆయన కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించడమే కాక కాంగ్రెస్ వైఫల్యాలను వివరించే కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వినోద్‌రావు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అంతేకాక విజయాల పరంపర సాధారణ ఎన్నికల వరకు కొనసాగాలని తెలిపారు. బీజేపీ, అనుబంధ సంఘాల నాయకులు చావా కిరణ్, కృష్ణారావు, పాగర్తి సుధాకర్, సూరేపల్లి జ్ఞానరత్నం, మల్లెబోయిన గోవిందరావు, షర్ఫొద్దీన్, బాజా రామకృష్ణ, కొండా హర్ష, గిరి, పిట్టల సూరిబాబు, కందరబోయిన వెంకటరమణ, గెల్లా చక్రపాణి, గుండెపొంగు క్రాంతి, మన్నె రాధాకృష్ణ పాల్గొన్నారు.

### ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

| కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో) | | ఆకుకూరల కట్టలు (రూ.ల్లో) | |
|---|---|---|---|
| టమాట | 50 | బచ్చలికూర | 4 |
| వంకాయ | 30 | | 20 |
| బెండకాయ | 30 | పాలకూర | 3 |
| పచ్చిమిర్చి | 70 | | 20 |
| కాకర | 46 | చుక్కకూర | 3 |
| బోడ కాకర | 200 | | 20 |
| బీర | 46 | తోటకూర | 4 |
| దొండ | 56 | | 20 |
| పొట్లకాయ | 40 | గోంగూర | 4 |
| చిక్కుడు | 66 | | 20 |
| గోరుచిక్కుడు | 50 | మెంతికూర | 3 |
| క్యాబేజీ | 24 | | 20 |
| క్యాలీఫ్లవర్ | 40 | కొత్తిమీర | 1 |
| ఆలుగడ్డ | 24 | | 25 |
| చామగడ్డ | 36 | పుదీన | 1 |
| క్యారెట్ | 56 | | 20 |
| బీట్‌రూట్ | 36 | -ఖమ్మం వ్యవసాయం | |

# శిథిలం.. వానొస్తే భయం!



తిరుమలాయపాలెంలోని తహసీల్దార్ కార్యాలయం



పెచ్చులూడిన స్లాబ్

**శిథిలావస్థలో తిరుమలాయపాలెం తహసీల్దార్ కార్యాలయం**

- పెచ్చులూడిపడుతున్న స్లాబ్
- చిన్న వర్షానికే చెమ్మగా మారుతున్న సైనం
- వరండాలోనే ఫైళ్లు, విధులు
- భయాందోళనలో అధికారులు, సిబ్బంది

**తిరుమలాయపాలెం:** తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరింది. దీంతో విలువైన రెవెన్యూ రికార్డుల భద్రత కష్టంగా మారడంతో పాటు ఎప్పుడేం జరుగుతుందనే ఆందోళనతో అధికారులు విధులు నిర్వహించాల్సిన దుస్థితి ఏర్పడింది. గత కొన్నేళ్ల నుంచి చిన్న వర్షానికే చిత్తడిగా మారి ఫైళ్లు తడిసిన సందర్భం నుంచి నేడు స్లాబ్ పెచ్చులు ఊడిపడే స్థాయికి చేరిందంటే కార్యాలయ పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

**పట్టించుకోని పాలకులు**

గత కొన్నేళ్లుగా కార్యాలయ భవనం శిథిల దశకు చేరినా.. జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు నూతన భవనం మంజూరుకి దృష్టి సారించడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న తిరుమలాయపాలెంలోని తహసీల్ పరిస్థితులను పరిశీలించి నూతన భవనం మంజూరు చేస్తారనే ఆశతో అధికారులు, మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు.

**నివేదిక అందించాం..**



తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థలకు చేరి స్లాబ్ పెచ్చులు ఊడిపోపడుతున్నాయి. చిన్న వర్షానికే కురుస్తున్న పరిస్థితులపై జిల్లా అధికారులకు నివేదిక పంపించాం. కార్యాలయంలో విధులు నిర్వర్తించేందుకు ఉద్యోగులు స్లాబ్ పెచ్చులు ఎప్పుడు ఊడిపడతాయోనని భయాందోళన చెందుతున్నారు. నూతన కార్యాలయ నిర్మాణం చేసేందుకు అధికారులు కృషి చేయాలి.

– లూథర్ విల్సన్, తహసీల్దార్

**ఆరుబయటే విధులు..**

ఫైళ్ల రక్షణతో పాటు కార్యాలయానికి వస్తున్న ప్రజల కోసం గతంలో పనిచేసిన తహసీల్దార్లు దాతల సహకారంతో కార్యాలయ వరండాకు రేకులు వేయించి అందులోనే ఫైళ్లు, అధికారుల విధులతో పాటు ప్రజలు అక్కడే వేచి ఉండేలా ఏర్పాటు చేశారు. రికార్డుల రూమ్, టాయిలెట్స్ గదుల స్లాబ్ పెచ్చులు ఊడిపడుతున్నాయి. గతంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన గది, తహసీల్దార్ రూమ్‌లు అధ్వానంగా మారాయి. హాల్‌గా వాడుకోవాల్సిన మరో గదిలో డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐలు, ఇతర అధికారులు విధులు నిర్వర్తిస్తుండగా.. అది కూడా చిన్న వర్షానికి చెమ్మదిగి తడిగా మారుతోంది. కార్యాలయ వరండా కురుస్తుంది.



వరండాలో రెవెన్యూ రికార్డులు, అధికారుల విధులు

# ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



టీఎన్‌జీఓస్ కాలనీలో పనులను పర్యవేక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి

**ఖమ్మంరూరల్:** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి సిబ్బందిని అప్రమత్తం చేస్తూ గత పది రోజులుగా పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తూ చేయిస్తున్నారు. సోమవారం పెదతండా పరిధిలోని క్రిష్ణానగర్, సాయినగర్, టీఎన్‌జీఓస్ కాలనీ–2లో జరుగుతున్న పనులను పర్యవేక్షించిన ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రతీ రోజూ కాలనీల్లో పర్యటిస్తూ అక్కడ ప్రధాన సమస్యపై ఆరా తీసి అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా కార్యాలయంలో కలవాలని సూచించారు.

### నానో యూరియాపై అవగాహన

**కూసుమంచి:** నానో యూరియా వినియోగంపై సోమవారం మండలంలోని లింగారాంతండా గ్రామంలో ఏఈఓ వాణి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సాధారణ యూరియాలో 40 శాతం వరకు నత్రజని వినియోగ సామర్థ్యం ఉంటుండగా.. నానో యూరియాలో 85 శాతం వరకు ఉంటుందన్నారు. దీనిని నేరుగా మొక్కపై పిచికారీ చేయడం వలన మొక్కకు నేరుగా నత్రజని అందుతుందని, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వంశీ, రైతులు పాల్గొన్నారు.

### నూతన కమిటీ ఎన్నిక



మండల అధ్యక్షుడిని సన్మానిస్తున్న నాయకులు

**కామేపల్లి:** మండలంలోని కొత్తలింగాలలోని ఓ ఫంక్షన్ హాల్‌లో రేషన్ డీలర్ల మండల నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడు బానోత్ వెంకన్న, మండల అధ్యక్షుడిగా భూక్యా కుమార్, ప్రధాన కార్యదర్శిగా కిన్నెర రవి, గౌరవ అధ్యక్షుడిగా భూక్యా శంకర్, ఉపాధ్యక్షుడిగా మూడ్ వినయ్, సహాయ కార్యదర్శిగా కత్తి ప్రవీణ్, కోశాధికారిగా బానోత్ నరసింహానాయక్, సభ్యులుగా అజ్మీరా ద్రౌపది, రవీందర్‌లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వెంకన్న మాట్లాడుతూ.. రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానిమియా, వర్కింగ్ ప్రెసిడెంట్ దొండ దుర్గయ్య ఎన్నికైన నూతన కమిటీని సన్మానించారు.

### పీజీ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు

**ఖమ్మంమయూరిసెంటర్:** నగరంలోని కాకతీయ యూనివర్సిటీ అనుబంధ పీజీ కళాశాలలో సోమవారం ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ ఉపాధ్యక్షుడు రావి శివరామకృష్ణ మాట్లాడుతూ.. దేశంలో నేడు నూతన విద్యావిధానం పేరుతో యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్నవారినే యూనివర్సిటీల్లో నియామకాలు చేస్తుందన్నారు. కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కనీసం 10 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండా, జీడీపీలో 6 శాతం నిధులు కేటాయించకుండా నూతన విద్యావిధానాన్ని ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. శాస్త్రీయ విద్యావిధానం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శులు మధు, శివ, గోపి, జిల్లా నాయకులు నరేష్, గోపి, సాయి, వెంకటేష్, రమ్య, కల్పన, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

### బీసీల పోరాటానికి ఐయూఎంఎల్ మద్దతు..

**ఖమ్మం మామిళ్లగూడెం:** బీసీల పోరాటానికి తమ మద్దతు ఉంటుందని ఐయూఎంఎల్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీబాబా తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఆయన సోమవారం బీసీ సంఘం సీనియర్ నాయకుడు గుండాల కృష్ణను సోమవారం ఖమ్మంలో మర్యాదపూర్వకంగా కలవగా.. ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐయూఎంఎల్ నాయకులు అబ్దుల్ రహీమ్, సర్వర్ పాషా, అరుణ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# సంబరంగా 'తీజ్'..

**మండలంలోని లింగారంతండాలో సోమవారం తీజ్ వేడుకలను సంబరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ పాటలు పాడుతూ గోధుమ నారు ఉన్న బుట్టలను తలపై పెట్టుకుని తీసుకొచ్చి ఓ చోట పేర్చి ఆటలు ఆడి సందడి చేశారు. తమ ఆరాధ్య దైవాన్ని పూజించారు. బంధువుల రాకతో తండాలో పండుగ వాతావరణం నెలకొంది.** – కూసుమంచి



వేడుకలో పాల్గొన్న తండావాసులు

### కలెక్టరేట్ ఎదుట ధర్నాను విజయవంతం చేయండి

**కామేపల్లి:** నేడు ఖమ్మం కలెక్టరేట్ ఎదుట యూఎస్‌పీసీ ఆధ్వర్యాన జరిగే ధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకుడు ఎం.నరసింహారావు కోరారు. సోమవారం కొమ్మినేపల్లి హైస్కూల్ ధర్నాకు సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోరుతూ ఈ ధర్నా చేపట్టినట్లు తెలిపారు. పెండింగ్ బిల్లులు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ విడుదల చేయాలని, పదోన్నలు చేపట్టాలని, సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రచ్చ శ్రీనివాస్, రవికుమార్, వీరభద్రం, శ్రీనివాస్‌రెడ్డి, జ్యోతి, రమాప్రభ తదితరులు పాల్గొన్నారు.

### నిరసన ప్రదర్శనను..



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

**ఖమ్మం మామిళ్లగూడెం:** పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా ఇజ్రాయిల్ దాడులకు నిరసనగా ప్రత్యామ్నాయ పౌర సమాజం (సీసీఏ) ఆధ్వర్యాన ఈనెల 7న ఖమ్మంలో నిర్వహించే నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌వీ రాకేష్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటేష్ పిలుపునిచ్చారు. సోమవారం ఖమ్మం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ర్యాలీకి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించాక మాట్లాడారు. బాంబుదాడులు, సరిహద్దులు మూసివేయడంతో గాజా ప్రజల రోజువారీ జీవనం స్తంభించిపోయిందని, తాగునీరు లేక, తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొంటోందన్నారు. భారత ప్రభుత్వం అలీనా విధానాన్ని అనుగుణంగా ప్రపంచ శాంతి పరిరక్షణ కోసం చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు శ్రీను, సందీప్, నసేర్, స్టాలిన్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

### సంఘీభావ ర్యాలీకి సీపీఐ మద్దతు



సమావేశంలో మాట్లాడుతున్న దండి సురేష్

**ఖమ్మంమయూరిసెంటర్:** అమెరికా అండతో ఇజ్రాయిల్ పాలస్తీనాపై చేస్తున్న దాడులను నిరసిస్తూ పాలస్తీనాకు సంఘీభావంగా ఈనెల 7న ఖమ్మంలో జరిగే సంఘీభావ ర్యాలీకి సీపీఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. సోమవారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్‌లో జరిగిన పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, నగర సమితి బాధ్యుల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో పార్టీ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**ఖమ్మంమయూరిసెంటర్:** డివిజన్లలో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య వార్డు ఆఫీసర్లు, ఉద్యోగులను ఆదేశించారు. సోమవారం కేఎంసీ పరిధిలోని నార్త్ జోనల్ (బల్లేపల్లి–ఎన్టీఆర్ సర్కిల్), సౌత్ జోనల్ (పాత మున్సిపాలిటీ) కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌ను కమిషనర్ పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. డివిజన్లలో వార్డు ఆఫీసర్లు కీలకమని, నిత్యం శానిటేషన్‌ను పర్యవేక్షిస్తూ.. ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే నగరం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలకు కేఎంసీ పరిపాలన సేవలను దగ్గర చేయాలనే ఉద్దేశంతో జోనల్ కార్యాలయాలను ఏర్పాటు చేశామని, పూర్తిస్థాయి సిబ్బందిని కేటాయించిన తర్వాత నిత్యం కార్యాలయాల్లో విధులు నిర్వర్తించాలని అన్నారు. అనంతరం నూతన కేఎంసీ కార్యాలయంలో గ్రీవెన్స్‌లో పాల్గొని వినతులు స్వీకరించారు. మొత్తంగా సౌత్ జోనల్ కార్యాలయంలో 6, నార్త్ జోనల్ కార్యాలయంలో 5, కొత్త కేఎంసీ కార్యాలయంలో 29 ఫిర్యాదులు ప్రజల నుంచి అందాయి.

### 'విద్యానగర్' సమస్యల పరిష్కారానికి కృషి



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

**ఖమ్మంఅర్బన్:** నగరంలోని ఖైకొండాయిగూడెం పరిధిలోని విద్యానగర్ కాలనీ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య హామీ ఇచ్చారు. సోమవారం విద్యానగర్‌లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ స్థానికులు బల్లేపల్లిలోని మున్సిపల్ జోనల్ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ ప్రారంభానికి వచ్చిన కమిషనర్‌ను కలిసి విన్నవించారు. విద్యానగర్ సమస్యలపై అందించిన వినతిపత్రాలు, ఫొటోలు, సర్వే కాపీలు, జులై 30న 'ఇక్కడ ఉండలేం..' శీర్షికన 'సాక్షి'లో ప్రచురితమైన కాపీలను కమిషనర్ ముందుంచగా పరిశీలించారు. ఇప్పటికే కాలనీలో మూడు సీసీ రోడ్లు మంజూరైనట్లు తెలిపారు. సిటిజన్ బడ్డీ యాప్‌లో ఇప్పటివరకు ఖైకొండాయిగూడెంగానే ఉంచిన సంబంధిత ఏరియాను విద్యానగర్‌గా నమోదు చేస్తామని వెల్లడించారు. వినతిపత్రం అందించినవారిలో స్థానికులు బండి నరసింహారావు, జీ.వీ. నాగమల్లేశ్వరరావు, జాలాది లెనిన్, బండి నాగేంద్ర, భాస్కరణి వసుంధర, దేవిరెడ్డి పద్మ, పర్నకోల ప్రవీణ్, ఎ.రమేష్, ఎస్.శంకర్రావు, ఎస్‌కె.రబ్బానీ, వి.రామకృష్ణ, జి.కృష్ణ, ఎం.నవీన్, వి.మహేష్, జి.హనుమంతరావు తదితరులున్నారు.

### 'వసతి'లో వైద్య సేవలు ప్రారంభం



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎంపీడీఓ

**నేలకొండపల్లి:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్థానిక బాలికల వసతి గృహంలోకి మార్చగా.. సోమవారం నుంచి వైద్య సేవలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ వి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఎం.యర్రయ్యలు మాట్లాడుతూ.. పీహెచ్‌సీలో కార్పొరేట్ స్థాయిలో సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు చర్యలో భాగంగా ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు వైద్యం మరింత చేరువలో ఉండేందుకు సీహెచ్‌సీ, పీహెచ్‌సీలను వేర్వేరుగా ఉంచుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రావణ్‌కుమార్, హెచ్ఈఓ వీరన్న, చంద్రశేఖర్, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

**చెరువుమాధారంలో ఏర్పాటు చేయాలి..**

**నేలకొండపల్లి:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని చెరువుమాధారంకు తరలించాలని ఆమ్ ఆద్మీ పార్టీ పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పసుమర్తి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మెరుగైన వైద్యం కోసం, పీహెచ్‌సీ తరలింపు కోరుతూ నేలకొండపల్లిలో 6న దీక్ష చేపడుతున్నట్లు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తే పార్టీ తరఫున రూ.2 లక్షల వరకు విరాళంగా ఇస్తామని ప్రకటించారు.

### తహసీల్ ఎదుట సీపీఎం నాయకుల ధర్నా

**రఘునాథపాలెం:** ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పేరుతో పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాలను ప్రత్యామ్నాయం చూపకుండా ఆక్రమించొద్దని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం రఘునాథపాలెం తహసీల్ ఎదుట సీపీఎం ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 2007లో సీపీఎం భూ పోరాటాల ఫలితంగా.. 625 మందికి తెలంగాణ ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిందని, అట్టి స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయడం సరికాదన్నారు. అభివృద్ధి పేరుతో పేదలకు ప్రత్యామ్నాయం లేకుండా స్థలాలను లాక్కొనడం అన్యాయమని విమర్శించారు. ఈ సమస్యపై జిల్లా మంత్రులు, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ శ్వేతకు వినతిపత్రం అందజేయగా.. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, మండల కార్యదర్శి ఎస్.నవీన్‌రెడ్డి, నాయకులు రామకోటయ్య, రవికుమారి, రాము, ఉపేందర్, నాగేశ్వరరావు, నిర్మల, కాశమ్మ, హైమావతి, భద్రమ్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### సృష్టి ఫెర్టిలిటీ ఆస్పత్రి గుర్తింపు రద్దు చేయాలి



డీఎంహెచ్ఓకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

**ఖమ్మంమయూరిసెంటర్:** ప్రజలను మోసం చేస్తున్న సృష్టి ఫెర్టిలిటీ కేంద్రాలను గుర్తించి వారి ఆస్పత్రులను రద్దు చేయాలని పీఓడబ్ల్యూ ఆధ్వర్యాన డీఎంహెచ్ఓ కళావతికి సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.శిరోమణి మాట్లాడుతూ.. ఫెర్టిలిటీ సెంటర్లలో సరోగసి పేరుతో సంతానం కోసం ఎదురుచూస్తున్న దంపతుల బలహీనతలను ఆసరాగా చేసుకుని డబ్బు దండుకుంటున్నారన్నారు. జిల్లాలో వీర్యకణాల సేకరణ కేంద్రాలైన గట్టయ్యసెంటర్, వైఎస్సార్‌నగర్, పెద్దతండా సెంటర్లలో ఈ అక్రమ దందాలు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు గోకినేపల్లి లలిత, జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాపనేని శోభ, జిల్లా ఉపాధ్యక్షురాలు తుడుం ఝాన్సీ, జిల్లా నాయకులు ఇమిడి చైతన్య, పరిమళ వెంకటనరసమ్మ, వెంకట్ లక్ష్మి, ఉమా, వెంకటమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**ఖమ్మంమయూరిసెంటర్:** నగరంలోని 25వ డివిజన్ రిక్కాబజారుకు చెందిన జల్లా సావిత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసుతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు వడ్డెబోయిన నరసింహారావు సోమవారం అందజేశారు. ఆయన వెంట డివిజన్ అధ్యక్షుడు దాసరి పూర్ణ, సెక్రటరీ నాగిశెట్టి రాధాకష్ణ, ప్రచార కార్యదర్శి అనిశెట్టి గిరి, ఖాజా, వెంకన్న, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

### సీపీఐ బలోపేతానికి కృషి చేయాలి

**ఖమ్మంరూరల్:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మండలంలో సీపీఐ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ ఎండీ. మౌలానా అన్నారు. మండలంలోని సత్యనారాయణపురంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై సంస్థాగత పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజల నమ్మకాన్ని పొందాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల, రైతుల సమస్యలు, అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల మంజూరుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు మిడకంటి చినవెంకటరెడ్డి, ఉన్నం రంగారావు, సిద్దినేని కర్ణకుమార్, ఉన్నం రంగారావు, పుచ్చకాయల సుధాకర్, ఎం.శ్రీనాథ్‌రెడ్డి, కాళంగి మోహన్‌రావు, వెంపటి సురేందర్, ఎడ్లపల్లి శంకరయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడికక్కడే మట్టి కుప్పలు..

- పార్కుల్లో నత్తనడకన వాకింగ్ ట్రాక్ పనులు
- ఇబ్బంది పడుతున్న వాకర్లు



పార్కులో పోసిన మట్టి కుప్పలు

**ఖమ్మంక్రైం:** నగరంలోని పంపింగ్‌వెల్ రోడ్డులోని పార్కు, సుందరయ్యనగర్ ప్రాంతాల్లో ఉన్న పార్కులో వాకర్ల కోసం చేపట్టిన ట్రాక్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ట్రాక్ పనుల నిమిత్తం కార్పొరేషన్ అధికారులు రెండు వారాల క్రితం మట్టి తోలించినా.. పనులు చేపట్టకపోవడంతో ఏడి కుప్పలు అడే దర్శనమిస్తున్నాయి. దీంతో వాకర్లు పార్కు మధ్యలో నుంచి నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్క పంపింగ్‌వెల్ రోడ్డు నుంచి సుందరయ్యనగర్‌కు వెళ్లే పార్కులో కొంతమేర మట్టిని చదును చేశారు కానీ సుందరయ్యనగర్, రంగనాయకుల గుట్ట వద్ద పార్కుల్లో మాత్రం ఇప్పటివరకు చదును చేయడం ప్రారంభించలేదు. ఇకనైనా మట్టి కుప్పలను చదును చేయాలని వాకర్లు కోరుతున్నారు.